మధ్యాహ్నం వేళ... రెండు గంటల సమయం. ఆ వీధిలో అర్ధరాత్రి నిశ్శబ్దం పరచుకొని వుంది. వ్యవసాయ పనులకు వెళ్లేరైతు కుటుంబాలుండే ఆ వాడలో పగలు ఇంటి దగ్గరవుండి పనులు చేసుకునేవాళ్లు తక్కువ. ఆ రోజు ఎండ తక్కువగా వుంది. ఆకాశంలో మబ్బులుపట్టి వున్నాయి. అకాలవర్షం కురుస్తోందేమోనన్నట్లుగా అపుడప్పుడూ ఈదురుగాలులు.

ఆ వీధి చివరి మలుపులో ఉన్న ఇంటి ముందర సైకిలు ఆగింది. సైకిలు దిగి అతను ఆ ఇంటి తలుపు తట్టాడు. ఆమె తలుపుతీసింది.

ఆమె కళ్లలో సంతోషపు మెరుపు.

''రండి, రండి - మీరా! ఎన్నాళ్లకు మా మీద దయకల్గింది. ఊళ్లోనే వుండికూడా దర్శనాలే లేకేంది? అందరు బాగున్నారా? నేను చాలా సార్లు మీ ఇంటివైపు వద్దామని బయల్దేరుతానుగానీ నేనెవరో తెలవని ఏదన్నా అర్థంటా!?''

నిన్ను చూడాలనిపించింది. అందుకే రమ్మని కబురుపంపాను. మగాళ్లలాగా ఆడాళ్లు అన్ని మర్చిపోలేరు కదా! నేలకు చూస్తూ అంటున్న ఆమె ముఖంలోని భావం గమనించడం వీలు కాలేదతనికి. అతని కళ్లల్లో సన్నటి కన్నీటి తెర.

''నీవూ నన్నే అనాలి. ఎవరికెంత అభిమానాలున్నా ఎలా చెప్పుకోవాలో తెలువదు. లోకం అన్నింటికీ పేర్లు పెట్టేస్తుంది కదా!''

''అవునూ... నేనంటే నీకెందుకంత అభిమానం?''

''ఇదేం ప్రశ్న! ఇన్నేళ్లకు ఎప్పుడు అడగని మాట అడుగుతున్నావు. నాకు నిన్ను మొదటిసారి చూసినప్పటినుండి ఇప్పటిదాకా చచ్చేదాకా కూడా ఒకే రకమైన అభిమానం. ఓ అపురూపమైన సౌందర్యాన్ని ఎపుడూ దర్శిస్తుండాలనే చేయికాల్చుకుంటున్నావన్నమాట. రావద్దా! నేను చేసిపెట్టేదాన్ని కదా''

''నీ అభిమానం చాలుగాని, నాకు నువ్వుచేసి పెడ్తే మీ ఆయన, మా ఆవిడ, ఈ లోకం ఏమంటారు చెప్పు. వాళ్లకి మన అభిమానాలే సరిపోవుగా. ఇంకేమైనా అంటగడుతుంటారు.''

''ఏమంటారు. అననీ, భయమా నాకేమన్న. ఇంత మనసుని దాచిపెట్టుకుని నీవు, ఎన్నడన్నా నాతో ఒక్కమాటైనా అన్నావా? సుజీ, నువ్వంటే నాకు ప్రేమని ఆడపిల్లని నా మనసులో మాటని చెప్పుకోలేకపోతే సరిగాని, మగాడవి, ఎట్లాదాచుకున్నావు నువ్వు నీ మనస్సుని''

అతణ్ణి బిగ్గరగా కౌగిలించుకుని ముఖాన్ని ముద్దులతో ముంచెత్తింది.

బయట ఈదురుగాలి, జోరునవాన, మబ్బులనీడల్లేని చోట ఎండకాస్తూనేవుంది. వీధుల్లో వరదలు కాలువలుకట్టి పారుతున్నాయి.

''ఉండు టీ పెడతాను'' ఆమె లోపలికి వెళ్లింది.

ఆమె పిల్లలు బడినుండి వచ్చారపుడే. బ్యాగులటు పడేసి ''అంకుల్ ఎపుడొచ్చారు'' అతణ్ణి చుట్టి గారాలు పోతున్నారు.

అతడేవేవో ముచ్చట్లాడుతున్నాడు వాళ్లతో. మనసేమో ఆ అద్భుతానుభవమైకంనుండి ఇంకా తేరుకోలేదు. అసలతడు అలా వాంఛించనూ లేదు. ఇక్కడా తన మోహమాటమే ఆమెని వారించనీయలేదు.


అంతరాంతరాల్లో ఆమెపట్ల తాను పెంచుకున్న ప్రేమ, ఆరాధనలు అతణ్ణామె ముందు పరవశం చెందించాయి.

''ఇందా టీ త్రాగండి- ఏమాలోచిస్తున్నారు'' టీ తీసుకున్నాడు ఆమె ముఖంలోకి చూస్తూ-

''ఆపండ్రా అల్లరి. మీకూ ఇస్తా గానీ ముఖాలు కడుక్కుని రండి'' అంటూ లోనికి వెళ్లింది. ఆపుకోలేని దుఃఖంతో వెక్కివెక్కి పడుతోంది. గుండె లెగిరిపడుతున్నాయి. ఏడుపు విన్పించనీయకుండా దుఃఖాన్ని గొంతులోనే కుక్కుకుంటోంది.

'ఏమైందివాళ తనకు?' అతనెన్నడైనా డబ్బులు అడిగాడా! తానడిగిందే మహాద్భాగ్యమన్నట్లు ఏం కష్టాలు పడ్డాడో 10వేలు తెచ్చి అపురూపంగా ఇచ్చాడు! ఈయనిలా ఆక్సిడెంట్ పాలై కాలు విరిగి ఆస్పత్రి పాలైనాడు. ఈ ఏడాదంతా ఎలా బ్రతికింది తాను ఈపిల్లలతో- ఆయన్ని పిల్లల్ని ఎలా పోషించుకొచ్చిందిన్నాళ్లు!

తను వారంలోగా ఆస్పత్రినుండి వస్తాడు. దాదాపునయమైపోయింది తనకు. ఎంత ఆవేశపడిపోయి తొందరపడిపోయిందివాళ, ఇలా అతను తనని ఎంతగాఢంగా




మీ ఆవిడ ఏమన్నా అనుకుంటుందేమోనని రాలేకపోతున్నాను. ఓసారి మీ ఆవిణ్ణే తీసుకురాకూడదా మా ఇంటికి. పరిచయాలయితే నేనూ మీ ఇంటికి వచ్చి వుండేదాన్ని!

మాటల్లో నిష్కల్మషం. మనసులో ఆత్మీయత. ఈదురుగాలి తలుపుల్ని దడ దడ లాడించింది. ఆమె తలుపులు దగ్గరగా వేసింది.

''ఊళ్లోలేనుకదా! ఉద్యోగం ఒక దగ్గర రోజూ ఇంటికి వచ్చిపోవడంతోటే సరిపోతుందాయే. సెలవు దినాల్లో ఏవేవో పనులు. వీలుపడకనే రాలేదు కాని. నీ దగ్గరకు రాకుండా వుండగలనా నేను'' అన్నాడు తను.

''నా దగ్గరకెందుకొస్తారు. మీరు మా రాజులైతిరి. మలాంటి గరీబోళ్ల ఇళ్లు గుర్తుంటాయా?''

''అది సరే, ఎప్పుడున్న మాటలే కదా. ఒకసారి కలిసిపామన్నావట కదా! కోరిక. అడిగావుకనుక, నేనింకా దాచుకునేదేముంది. నీ కళ్లంటే నాకిష్టం. నీ కళ్లుచూస్తూ అన్ని మరిచి పోయి బ్రతికియెుచ్చుననిపిస్తుంది నాకు.''

''అట్లానా- '' ఆమె అతని ఒళ్లో తలపెట్టి, చేతుల్ని చేతుల్లోకి తీసుకుని ఆరాధనగా చూస్తున్న విషయమే అతడు గుర్తించలేదు. అలా మాట్లాడుతూనే వున్నాడు. కళ్లల్లో కన్నీళ్లు బలవంతంగా ఆపుకుంటున్నాడు.

''-ఇవాళకూడా ఇంట్లో పిల్లలు, తను వేరు కాబట్టి, సెలవుపూట ఈ సమయంలో వీలయింది. నిన్ను చూడాలనిపించింది నాకు, నీవు రమ్మన్నదీ సరిపోయింది. వచ్చానిట్లా''

''ఎప్పుడుపోయారు పిల్లలు- ఎక్కడికి?''

''వారం దాటింది. వాళ్ల అమ్మవాళ్లింటికి''

''అయితే - వారంనుండి వాళ్ల మధ్య సంభాషణ ఆగిపోయింది. అతడు ఆశ్చర్యంనుండి తేరుకొనకముునుపే, ఆమె అతణ్ణి వివశుణ్ణి చేసేస్తోంది. అతని వారింపు ఆమె మహోధృత ప్రణయావేశం ముందర దిగదుడుపే అయింది.

ఆమె- అతణ్ణి పసిపాపనిచేసి ప్రణయలాలన చేసింది.

అతణ్ణి తన కౌగిలిలో ఊయలలూపిందామె. అతని కళ్ళు హిమాలయాలు కరిగినట్లుగా ధారాజలపాతాలైనాయి.

''ఏయ్... ఏమిటిది... పిచ్చి... ఇంత... పిచ్చివాడివని నాకు తెలువదు. ఎంత మోహమాటం మనిషివి... ఎట్లా బ్రతుకుతున్నావు నువ్వు... ఆ...''

వర్షం ఆగిపోయింది. ఇద్దరిలో అప్పటివరకుఉన్న ఉద్విగ్నత ప్రశాంతంగా మారిపోయింది. ఏదో అలౌకికానందం, వాళ్ల ముఖాల్లో మెరుస్తోంది.

''మీ డబ్బులు - తప్పకుండా ఇచ్చేస్తామండి ఈసారి. ఈనెల మా వారికి పనిదొరుకగానే, లేకున్నా నాకు డబ్బులు వచ్చేదుందిగా అవి వొచ్చినాకయినా! మీ డబ్బులు మీకిస్తాం. ఏదో పేదోళ్లం, ఏమనుకోద్దు'' అందామె పిల్లల్ని చూస్తూ!

''అరే అదేం కాదు డబ్బులున్నపుడే ఇద్దరులే'' అన్నాడు తను ఏమనాలో తోచక.

''మీరంటే మాత్రం మేం ఇవ్వాలి. మా బాధ్యతకదా! డబ్బులు కదా మీకూ అవసరం ఉంటాయి. వీలైపుడల్లా ఓసారి మమ్మల్ని చూసి పోతుండండి. మా అమ్మవాళ్లంటే అసలే రారుగాని మీరన్నా కనిపిస్తుండండి.''

''సరే వస్తానిక-'' అతడు వెళ్లిపోయాడు సైకిలెక్కి.

''అమ్మా. మాకూ టీ''- పిల్లల గోల!

ప్రేమిస్తున్నాడో తనకి తెలివనిదా?! ఎన్నిసార్లు పరీక్షించినా ఎన్నడూ మనసుని వెల్లడించలేదు తను. ఇవాళ తానై ఎందుకు ప్రశ్నించింది? అతడు ఎందుకు తన మనసు విప్పాడు? తన హృదయమెందుకు చెదిరిపోయింది.

డబ్బులకోసమే తాను ఇలా మాయచేసినానని తననుకుంటే? డబ్బుల్ని తిరిగి అడక్కుండానో తొందరపెట్టకుండానో తాను లంచమిచ్చానని అనుకుంటే? కాక అనుభవం కోసం మళ్ళీ మళ్ళీ అవకాశాలు తీసుకుంటే ఏం చేసేది? లేక ఇలాగే ఎపుడూ తనని ప్రేమిస్తూ ఆరాధిస్తూ ఎదురుగా కన్పిస్తుంటే! ఎలా... ఎలా...? తాను నిజంగా అతని రుణం తీర్చుకోగల్గుతుందా? నిజంగా అతణ్ణి తాను ప్రేమిస్తోందా?? ప్రేమని నటిస్తోందా...!